VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

పంపుటి 25 సంచిక 288 | విజయవాడ 5—2—76 గురువారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టు
నెలకు	రు. 7_50	[illegible]
3 నెలలకు	22_50	[illegible]
6 నెలలకు	44_00	[illegible]
సంవత్సరమునకు	88_00	95_28

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

704966

ఔరంగాబాద్ ప్రాంతంలో 'మోపెడ్స్' కర్మాగారం

ఔరంగాబాద్, ఫిబ్రవరి 4

పారిశ్రామికంగా వెనుకబడిన ఔరంగాబాద్ ప్రాంతంలో ప్రయివేటు రంగంలో రు 10 లక్షల వ్యయంతో 'మోపెడ్' కర్మాగారాన్ని ఏర్పాటుచేయనున్నారు

సంవత్సరానికి 24 వేల మోపెడ్స్‌ను ఉత్పత్తిచేయగల ఈకర్మాగారం వచ్చేవత్సరంలోగా ఉత్పత్తి ప్రారంభించ వచ్చునని అధికార వర్గాలు తెలిపాయి

ఇప్పటిలోకం

ఈ అబ్బాయి చాలా అందంగా వుంటాడులెండి. మరి ఈ ఫొటోలో ఎందుకో ఇలా వుంది. నేను స్వయంగా చూశాను, నన్ను నమ్మండి

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుపై జిల్లా, రాష్ట్రస్థాయి సమీక్షాకమిటీల విస్తరణ

శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అంగీకారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

వత్తిడిమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుపై జిల్లా, రాష్ట్రస్థాయి సమీక్ష కమిటీలను విస్తరించవలేయనే డిమాండును అంగీకరించేందుకు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ సుముఖతను వ్యక్తంచేశారు.

ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలియజేసే తీర్మానంపై నాలుగు రోజుల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు

ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం అమలుపై రాష్ట్ర, జిల్లా స్థాయి సమీక్ష కమిటీలను విస్తరించవలేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ కార్యక్రమంలాంతా చేయాలని భావించడంలేదు ఇంకా పట్టుదలతో ముందుకు పోవాల్సి ఉందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు

ప్రధానిఆర్థికకార్యక్రమానికివ్యతిరేకంగా వుండేవాడుదూపార్టీ నుండి నిష్క్రమించాలని కోరుతున్నాం ముఖ్యమంత్రిగాని, ఎవరైనా అధ్యక్షులుగానీ ఎవరైనాసరే, ఈ పథకం అమలులో వ్యక్తిగత అభిప్రాయాలు ముందుకు రావడానికి వీల్లేదు అని శ్రీ వెంగళరావు అన్నాడు

అత్యవసర పరిస్థితి గూర్చి వివరిస్తూ న్యాయంగా ప్రజాతంత్రవాదులకు దీనివల్ల ఎక్కడ ఇబ్బంది ఏర్పడిందని ప్రశ్నించారు. ఇప్పటివచ్చినట్లు మాట్లాడేవారికి, బెదిరింపులు చేసేవారికి బూతులు తిట్టేవారికి, కాకుండే వత్రికల వారికి ఇబ్బంది వచ్చింది తప్ప, నిజంగా చట్టబద్ధంగా ప్రవర్తించే వారి జోలికి రాష్ట్ర ప్రభుత్వం పోలేదని, శ్రీ రంగనాథ్‌కు జవాబుగా ముఖ్యమంత్రి స్పష్టీకరించారు

రైతులపట్ల ఉదార వైఖరి

రైతు సమస్యపై పలువురు సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం కూడా సానుభూతితో వ్యవహరిస్తున్నదన్నారు

మున్నెన్నడూ లేనంతగా రుణసౌకర్యం కల్పించామన్నారు రైతులు చెల్లించాల్సిన లెవీ విషయంలో ఉదారవైఖరి ప్రదర్శిస్తున్నాం. గత సంవత్సరం 8 లక్షల టన్నులు సేకరిస్తే ఈ సంవత్సరం 5 లక్షల టన్నులు సేకరించాము అని తెలిపారు,

అధికవర్షాలవల్ల వాణిజ్యపంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో కిస్తురెమిషన్ విషయంలో కలెక్టర్లు ఉదారవైఖరి తీసుకోవాలని జాను స్వయంగా ఉత్తర్వులు పంపానని ముఖ్యమంత్రి చెప్పారు

సభ్యుల చర్చకు గాంధీసేవు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు

భూగరిష్ట పరిమితి చట్టాన్ని తప్పని సరిగా అమలు జరిపి తీరుతాం జూన్ వరకూ మా పార్టీ కాలపరిమితి విధించింది. చిక్కులతో కూడిన ఎత్తిడివల్ల ఇంతకాలం మిగిలింది.

దీనిపై వెనుకాడితే నేను ముఖ్యమంత్రిగా వుండేందుకు వీలు లేదని రూపొందిస్తాం.

మిగులు భూమి వివరాలు

జనవరి 31 వరకు ఎకరించిన భూముల వివరాల ప్రకటనను పెట్టిడిస్తూ 79907 దిక్కు దేవరు పరిశీలించగా 3410 ఎకరాల మాగాణి 9773 ఎకరాల మెట్టభూమి మిగులు భూమిగా అలించిందన్నారు. ఇందులో విశాఖ నెల్లూరు, మరొకజిల్లా వివరాలు లేవన్నారు

భూస్వాముల ఆక్రమణ స్వాధీనాలను తొలగించడానికి బలవంతంగానైనా ప్రయత్నించాలని ఆదేశాలిచ్చాం

దేవాలయ భూములమీద దళితులు వంచేందుకు అవసరమైతే ప్రత్యేక బిలును శాసన సభలో ప్రవేశ పెట్టేందుకైనా వెనుకాడనని చెప్పారు.

వచ్చే ఏడాది లక్ష మ్మధి రిజ్జ కార్మికులకు సొంత రిజ్జ లిప్పించేందుకు పథకాన్ని మంత్రిగా వుండేందుకు వీలు లేదని రూపొందిస్తాం.

ఫిబ్రవరి 22 న రైల్వే బోర్డుతో ముఖ్యమంత్రి చర్చలు

కొత్త మార్గాల ఏర్పాటుపై

హైదరాబాద్ ఫిబ్రవరి 4

రాష్ట్రంలో మూడు రైలుమార్గాల నిర్మాణంపై ఫిబ్రవరి 22 న తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రైల్వేబోర్డు అధికారులతో ఢిల్లీలో చర్చలు జరుపుతారు

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ పి హెచ్. మొయిదావు పై విషయాన్ని తెలియజేశారు.

నూతన రైలుమార్గాల ఏర్పాటుపైత్వరగా చర్యలు తీసుకోవలసిన అవసరతను రైల్వేబోర్డుచేత అంగీకరింపజేయగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపారు.

కీలినగర్-నడికుడి రైల్వేమార్గం నర్సీపట్నం-మాచర్ల మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చే కార్యక్రమం పూర్తి కావచ్చిందని అంతకు ముందు మంత్రి శ్రీ వెంకట్రావు తెలిపారు. రామగుండంతో విశాఖపట్నాన్ని కలిపే రైలుమార్గం పర్వే చేపట్టబడిందని, జంటనగరాలలో సర్క్యులర్ రైల్వే నిర్మాణంతోపాటు అనేక ప్రతిపాదనలను రైల్వేబోర్డు అనుమతించడంపరిపుందన్నారు.

విద్యుత్ టారిఫ్ పెంపు సమర్థనీయమే

మంత్రి శ్రీ రాజారామ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఉష్ణగ్రిడ్‌లో విద్యుత్ కనెక్షన్‌లకు యిచ్చిన పెరిగిన టారిఫ్‌ను విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ నేడు శాసనసభలో సమర్థించుకున్నారు.

అన్ని వస్తువుల ధరలు పెరిగినందున విద్యుత్ ఉత్పత్తి, వరకూ ఖర్చు పెరిగిందని అందుచేత టారిఫ్‌ను పెంచామని సాధ్యాన తీర్మానానికి సమాధానంగా ఉత్తరప్రదేశలో అయన తెలిపారు.

మొత్తం 2.79 లక్షల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులలో 17,893 మంది టారిఫ్ పెంపును సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలుచేశారని, పెరిగిన రేట్లు వసూలు మినహాయించేస్తూ న్యాయస్థానం స్టే మంజూరు చేసిందని చెప్పారు

పెంచిన టారిఫ్‌కు వ్యతిరేకంగా న్యాయస్థానం తీర్పు ఇచ్చినట్లయితే, పిటిషన్లు దాఖలు చేసినవారికిమాత్రమే అపాకార్యాన్ని పరిమితం చేయకుండా అందరికీ వర్తింపచేస్తామని హామీ యిచ్చారు.

ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత

గవర్నర్ ప్రసంగంపై శాసనసభలో చర్చను ముగిస్తూ శ్రీ వంకా సత్యనారాయణ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

అత్యధిక ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా గుర్తించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నేడిక్కడ శాసన సభలో గవర్నరు అభినందన తీర్మానంపై చర్చను ముగిస్తూ పేర్కొన్నారు.

కొన్ని ముఖ్యమైన విషయాలలో ప్రభుత్వం ముందుకు వెళ్ళి తీసుకున్న చర్యలను అభినందించక తప్పదు ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకంలో మనం అంతా చేయాలని భావించే మార్పుంటే భవిష్యత్తుకు కొంత దెబ్బతగులుతుందని ఆయనఅన్నారు. ప్రజల్లో ఏర్పడిన ఉత్సాహం అలాగే కొనసాగుతుందా? తగ్గుతుందా? మనం పరిశీలించాల్సివుందని చెప్పారు.

భూసంస్కరణలను త్వరితగతిని అమలు పరచవలసిన అవసరాన్ని వివరిస్తూ మా పార్టీలో భూముల వివరాలు దొంగ లెక్కలు చూపించారని పస్తావించేస్తాం అలాంటిచర్య మీ పార్టీలో తీసుకుంటారా అని ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్న సందర్భంగా శ్రీ వంకా ప్రశ్నించారు

రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని కోరుతూ అవసరమైన ఇబ్బందులు రైతాంగం వాటా ధనంగా చెల్లించడానికి సిద్ధంగా వున్నారని చెప్పారు.

ప్రభుత్వాధికారులు ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రవర్తించే రీతిలో చర్యలు తీసుకోవాలని సూచించారు

అధికారులమీద ఆధారపడి పరిపాలన చేస్తే అది బ్యూరోక్రసీ అవుతుంది తన్న డెమోక్రటిక్ కాదని శ్రీ వంకా అన్నారు.

అంతకు ముందు శ్రీ కాజి రామనాథం (కాం) ప్రసంగిస్తూ రాష్ట్రంలో భూసంస్కరణల అమలుకు చర్యలు త్వరితగతిన జరుగుతున్నాయని చెప్పారు పెద్దపాలెట్టుల నిర్మాణం పనులు పూర్తిచేయడానికి కేంద్రంనుండి నిధులను సేకరించాలని కోరారు

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (కాం) మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టును కనీసం 1980 లోనైనా పూర్తిచేసి రాయలసీమ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు,

తెలంగాణాలో వరద దారి వెడల్పుకు చర్యలు చేయాలని శ్రీ నరసింహ రామయ్య సూచించారు

నల్గొండకు పోచంపాడు ప్రాజెక్టు నీరు సరఫరా చేయాలని శ్రీ పి. రాజేశ్వరం తెలియచేశారు.

చర్చలో శ్రీ చీకటి పరశురామనాయుడు, శ్రీమతి ఆనందబాయి, శ్రీ సయ్యద్ హుస్సేన్ తదితరులు కూడా పాల్గొన్నారు.

లోక్‌సభ విదవీకాలాన్ని సంవత్సరం పొడిగించే బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఎన్నికల నిర్వహణకు సమయం అవసరం కాలేదని న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే విస్పష్టంగా ప్రకటించిన తర్వాత లోక్‌సభ పదవీకాలాన్ని ఒక సంవత్సరంపాటు పొడిగించే బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

బిల్లు ఆమోదానికి ముందు చర్చకు శ్రీ గోఖలే సమాధానమిస్తూ ఎన్నికల్లో గెలవడం సాధించుటకు బిల్లు లక్ష్యంకాదన్నాడు ఒకవేళ యిప్పుడే ఎన్నికలు నిర్వహించే పక్షంలో కాంగ్రెసుపార్టీ యిప్పటికన్న అధ్యధిక మెజారిటీతో గెలుపొందగల దన్నారు.

భారతదేశం మనిషాలమైన దేశంలో ఎన్నికల నిర్వహణవల్ల ఆర్థిక పరిణామాలేగాక అత్యవసర పరిస్థితి విజయాలను సంపూర్ణ పరచుటనే ప్రయత్నాలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుందన్నారు

బిల్లును 166-20 ఓట్లతో సభ ఆమోదించింది.

ప్రస్తుత పరిస్థితి యింకా మామూలుగా లేదన్నారు ప్రధాన మంత్రి తీసుకున్న కఠిన చర్యలవల్ల నిర్విఘ్నంగా శక్తులు ప్రస్తుతం అణగివున్నప్పటికి అవియిం కా పని చేస్తున్నాయని చెప్పారు. ఈ శక్తులు తిరిగి తలెత్తకుండా చూడవలసి వుంటుందన్నారు.

మేనారిటీ ప్రజలు అత్యవసర పరిస్థితిని విదర్భనమని, చట్టబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వంచేత రాజీనామా యిప్పించడం జరిగిందని శ్రీ గోఖలే వివరించారు.

హామీల అమలులో జాప్యం

లోక్‌సభ హామీల కమిటీ విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

లోక్‌సభలో యిచ్చిన అనేక హామీల అమలులో వివిధ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లూ చేస్తున్న మదీర్ఘ జాప్యంవల్ల లోక్‌సభ హామీల కమిటి విచారం వెలిబుచ్చింది

హామీలను మరోసారి పరిశీలించి కమిటికి ఎప్పటికప్పుడు తెలపవలసిందిగా 15 వ నివేదికలో పేర్కొంది.

రాష్ట్రపతిపాలన కిందఉన్న రాష్ట్రాల్లో అపాలన ఎత్తివేసిన తర్వాతనైనా వారే అంతకుముందే ఇచ్చిన హామీలను తప్పక తీర్చాలని నివేదిక తెలిపింది.

లోక్‌సభలో ఇచ్చిన హామీలను లోక్‌సభలోనే అమలు చేయాలి. లోక్‌సభలో కేవలం సమాధానం ఇచ్చినంత మాత్రాన రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం చేసుకున్నట్లు కాదని కమిటీ అభిప్రాయ పడింది

రాష్ట్రవ్యవహారాలపైతర్చను లేదనెత్తేందుకు లోక్‌సభ సభ్యులెవరికీ అధికారం లేక పోవచ్చు కాని సభలో ఇచ్చిన హామీలు వెనక వేయాలా లేదో తెలుసుకునే హక్కు అరవకుంది అవసరమైతే ఈ మేరకు లోక్‌సభ నిబంధనల్లో తగిన మార్పు చేయాలని సూచించింది

పట్టాభూములు స్వాధీనంపై శాసనసభ కమిటీ విచారణ

పట్టాల ఎంపికీతర్వాతకూడా ఆ పట్టాలు పొందిన వ్యక్తులకు భూములు స్వాధీనం కాలేదని వచ్చే ఆరోపణల విషయంలో అవసరమైతే శాసన సభా కమిటీ ద్వారా విచారణ జరిపిస్తానన్నారు ముఖ్యమంత్రి ప్రకటించారు

అవసరమైతే అన్ని జిల్లాల్లో శాసన సభ్యులతో విచారణ కమిటీలు కూడా వేయ మిస్తానని ఆయన అన్నారు

పంచాయతీరాజ్ రజతోత్సవాల వందర్భంగా వచ్చిన పట్టాల విషయంపై కొందరు సభ్యులు చేసిన ఆరోపణలకు జవాబుగా ముఖ్యమంత్రి పై ప్రకటన చేశారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ చేమూలపల్లి శ్రీకృష్ణకు జవాబిస్తూ శ్రీ వెంగళరావు, రు. 2600 లోపు ఆదాయం వచ్చే రైతాంగానికి ప్రభుత్వం సహాయం ప్రకటించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు.

"విద్యుత్‌బోర్డు విధించే 20 శాతం రెమ్యునరేటివ్ చార్జీని 12 శాతానికి తగ్గించాడు. విద్యుచ్ఛక్తి వ్యధా, దొంతనంతో పాటు, ఉత్పత్తి ఖర్చులు అధికమైనదృష్ట్యా టారిఫ్‌ను తగ్గించే అవకాశంలేదు" అని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌ను త్వరగా పూర్తి చేసేందుకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో రు 8 కోట్ల నుండి రు 30 కోట్ల వరకూ కేటాయించాలని భావిస్తున్నాం ఈ ప్రాజెక్టును వలగేళ్ళలో పూర్తిచేయాలనే కృతనిశ్చయంతో ఉన్నాం. ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణంపై మార్చివరిలో ఒప్పందంపై సంతకాలు జరగనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఎట్టణ ఆస్తుల పరిమితికి ప్రత్యేక విభాగం

పట్టణ ఆస్తులపై పరిమితి చిలు లోక్‌సభలో ఆమోదించబడింది దీన్ని హైదరాబాద్, విజయవాడ విశాఖపట్నంలలో అమలుజరపడానికి ప్రత్యేక విభాగాన్ని ఒక ఐ ఎ. ఎస్. అధికారి పర్యవేక్షణలో విధు మింపనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

యూ. జి. సి. స్కేళ్ళను ఏ విధంగా అమలు జరపాలి అనే విషయంపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ జనమోహనరెడ్డి, ప్రభుత్వ ఆర్థిక శాఖకార్యదర్శి శ్రీ పి. అర్. విఠల్, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి యస్ శాస్త్రితో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నది

ఈ కమిటీ ఈ విషయమై పరిశీలించి ప్రభుత్వానికి సలహా ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు

ఇండస్ట్రియల్ లాలు

హరిజనులు వెనుకబడ్డ వర్గాలకు ఇండస్ట్రియల్ లాలు ఇచ్చే ఒక పథకాన్ని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరించే ఆలోచనవుందని ముఖ్యమంత్రి చెప్పారు, ప్రస్తుతం హైదరాబాదు అదిలాబాద్ జిల్లాలలో ఈ పథకం అమలు జరుగుతున్నదన్నారు

హరిజనులకు గృహాలు నిర్మించి యిచ్చే విషయంలో శాసనసభ్యులు, ప్రజా నాయకులు ముందుకువచ్చి హరిజనులను సమీకరించి సహకార ప్రాతిపదికపై యిండ్లు కట్టించడానికి పూనుకుంటే ఎర్నెస్టు మనీని ప్రభుత్వం యిప్పి అవసరమైన ఆర్థికసాయం బ్యాంకులనుండి లభించేటట్లు చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

విశాఖ ఉక్కు ఫ్యాక్టరు ఎలిలో అభివృద్ధి వుందని ముఖ్యమంత్రి తెలిపారు రెవు ప్రాతిపదికగా వుంటే ఉక్కు కర్మాగారం దేశం మొత్తంపై విశాఖ ఫ్యాక్టరీ మాత్రమే అవుతుందని, అందువల్ల కేంద్రంకూడా ఈ ఫ్యాక్టరీవల్ల శ్రద్ధ ప్రదర్శిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

1977 లో పలాస వరకు వంశధార నీరు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు నుండి 1977 లో పలాస వరకు నీటి సరఫరా ప్రారంభిస్తామని నేడిక్కడ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో మధ్యంతరపాటి నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ పి కృష్ణమూర్తినాయుడు ప్రకటించారు.

శ్రీ కొత్తపల్లి నరసయ్య ప్రశ్నకు జవాబుగా శ్రీకాకుళం తాలూకాలో ని 1 43 228 ఎకరాల వరకు ఈ ప్రాజెక్టు నీటి సరఫరాకు అవకాశం వుంటుందని పోంపేట ఇచ్చాపురం తాలూకాలకుఅలాంటి అవకాశం ప్రథమ దశలో లేదని మంత్రి చెప్పారు

ఇచ్చాపురంకు చెందిన 15 వేల ఎకరాలకు నీటి సరఫరాను చేయాలనుకున్న ప్రతిపాదన అధికభారం దృష్ట్యా విరమించుకుంటున్నామని తెలిపారు

శ్రీ పిల్లకూరు రామచంద్రారెడ్డి ప్రశ్నకు జవాబుగా భవానీపురం కాలువపని అర్థికవనరులు సక్రమంగావుంటే 1978 నాటికి పూర్తి అవుతుందని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు,

రు 63 లక్షలను ప్రాథమిక అంచనాగా నిర్మాణ ఖర్చును రూపొందించారని ఆయన అన్నారు.

1976 సంవత్సరం జనవరి నెలలో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి తాలూకా పిలమారు గ్రామంలో ఎట్టిల్ భూములను రు. 8,700 లకు పొవ్వున 84 ఎకరాలను, రు 4 వేల పొవ్వున 40 ఎకరాలను, రు 8 లక్షల 40 వేలకు ఆలూరు మహాసేవయ్య, ఆలూరు లక్ష్మీనరసయ్య అ గ్రామస్తులకు అమ్మిన విషయం వాస్తవం కాదని రెవెన్యూ మంత్రి శ్రీ పి నరసారెడ్డి తెలియ జేశారు

శ్రీ ఒ వెంకటసుబ్బయ్య (కాం) ప్రశ్నకు జవాబుగా ఆయన పై విషయం తెలిపారు.

అగ్నిగుండాలలో 119 లక్షల టన్నుల సీసం నిక్షేపం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

గుంటూరుజిల్లాలోని అగ్నిగుండాల ప్రాంతాలలో హిందూస్థాని కాపర్ లిమిటెడ్ సంస్థ 63 లక్షల టన్నుల రాగి 119 లక్షల టన్నుల సీసం నిక్షేపాలు కనుగొన్నది

రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ వి ఎర్రపోతిరెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం వెల్లడించారు

హిందూస్థాన్ కాపర్ సంస్థ ఈ నిక్షేపాలను వెలికితీసే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు

కడపజిల్లాలోని అంగుమరాజుపల్లె, ప్రకాశంజిల్లాలోని ఉప్పుడియూరంలో సీసం, రాగి నిక్షేపాల కొరకు జరిపిన పరిశోధనలు సంతృప్తికరంగా లేవని మంత్రి తెలిపారు.

ఉపాధ్యాయులకు ఏప్రిల్ నుండి యు.జి.సి. స్కేళ్ళు

శాసనమండలిలో ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఏప్రిల్ నెలనుండి కళాశాల టీచర్లకు యు జి సి స్కేళ్ళను అమలుపరచబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనమండలిలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

గవర్నర్ ప్రసంగంపై శాసనమండలిలో అయిదు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు

యు. జి. సి. స్కేళ్ళను ఏ విధంగా అమలు జరపాలి అనే విషయంపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ జనమోహనరెడ్డి, ప్రభుత్వ ఆర్థిక శాఖకార్యదర్శి శ్రీ పి. అర్. విఠల్, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి యస్ శాస్త్రితో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నది

ఈ కమిటీ ఈ విషయమై పరిశీలించి ప్రభుత్వానికి సలహా ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు

1980 దశకానికి సైనిక-సాంకేతిక రంగంలో సోవియట్ పైచేయి

వాషింగ్టన్, ఫిబ్రవరి 4

1980 దశకం నాటికి సైనిక సాంకేతిక నైపుణ్యంలో సోవియట్‌దే పైచేయి అవుతుందని అమెరికా రక్షణ పరిశోధనశాల డైరెక్టర్ క్యూరి పార్లమెంటుకు చెప్పారు

1977 ఆర్థిక సంవత్సరానికి 10 99 కోటి డాలర్లరక్షణ పరిశోధనకు కేటాయింపుతో పెంటగాన్ ఉపసంఘాన్ని కోరుతూ ఆయన ఈ విషయం చెప్పారు అమెరికా రక్షణ బడ్జెట్ పెంచే ప్రతిపాదన సోవియట్ బలం పెరిగిపోతుందని చెప్పడం పరిపాటి

సాయుధ దళాల పెంటగాన్ కమిటీకి వైస్రాయి ఆనరల్ పేయాండ్ పరిశోధన రకు విస్తరించబడుతోంది అన్నారు

వివేదికవిస్తూ సోవియట్ సేనలతోపాటు అమెరికా సేన మెరుగుదల అభివృద్ధిలేదని ఆందోళన ప్రకటించారు ఆంక్షల విషయంలో సోవియట్ అమెరికాల ఉత్పత్తి విస్తృతి 4 1 ఉందన్నారు.

అనేక కీలకమైన అంశాల్లో అమెరికాకే పైచేయి ఉన్నప్పటికీ ఈ ఆధిపత్యం తగ్గిపోతున్నదని క్యూరీ పేర్కొన్నారు కొన్ని విషయాలలో సోవియట్‌లు ముందుకు పోయారన్నారు. సోవియట్ యూనియన్ ఈనాడు తన పాదబలాన్ని సుదూర ప్రాంతాలకు విస్తరించడంగుతోంది అన్నారు

భారత్ కోకింగ్ కోల్ గనుల్లో భద్రతా-ఉత్పత్తి పక్షోత్సవం

మొదటి రోజునే 95 వేల టన్నుల ఉత్పత్తి

ధన్‌బాద్, ఫిబ్రవరి 4

భారత్ కోకింగ్ కోల్ గనుల్లో పన్నుభద్రతా, ఉత్పత్తి పక్షోత్సవం ప్రారంభమైంది మొదటి రోజునే గనులో 95 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారు ఇది నిర్ణయించిన లక్ష్యం కంటె 15 వేల టన్నులు ఎక్కువని భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎస్ కర్ణ సమాచార విలేకరికి తెలిపారు

కార్మికుల, ఇతర సిబ్బంది సహకారాలు లభిస్తున్నందున ఉత్పత్తి ఇంకా ఎక్కువ కావచ్చునని అయన ఆశాభావం వ్యక్తం చేశారు

గత సంవత్సరం రికార్డు ఉత్పత్తి జరిగినందువల్ల ఈ సంవత్సరం భద్రతా-ఉత్పత్తి పక్షోత్సవాన్ని ప్రారంభించామని బి ఏ ఏ ఎల్ డైరెక్టర్ శ్రీ పి ఎస్ రూ అన్నారు

గత సంవత్సరం ఒక్క రోజులోనే లక్ష 24 వేలటన్నుల బొగ్గు ఉత్పత్తిఅయిందని ఇది ప్రపంచంలోనే రికార్డుస్థాయి ఉత్పత్తి అని అయన అన్నారు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరచేందుకుఎక్స్ కమిటిని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు

★ కమ్యూనిజం ★

ఫిబ్రవరి సంచికలో....

* పార్టీ నిర్మాణంలో కొన్ని అనుభవాలు —తమ్మారెడ్డి సత్యనారాయణ
* యువజనోద్యమం - నూతన అవకాశాలు —పి. కిషోర్
* శ్రామికవర్గ నియంతృత్వం - లెనినిస్టు అవగాహన —మొహమ్మద్ సేన్
* విద్యార్థులలో సిద్ధాంత ప్రచారం శిక్షణ, అనుభవాలు —ఎ చంద్రరావు
* కమ్యూనిస్టుల అర్హతలు — లక్షణాలు —ఫైజల్ కాస్ట్రో
* శాంతియుత సహజీవనం- విప్లవకరమార్పు-గతితర్కం —ఆరిస్ మోండీ
* తృతీయ ప్రపంచంలో నూతన ధోరణులు —అలెగ్జిడివా
* 25వ మహాసభ సందర్భంగా కమ్యూనిజం పథంలో సోవియట్ యూనియన్ —తుర్పుగంటి నాగేశ్వరరావు

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు—మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు పావులు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును

లక్ష్మి జనరల్ స్టోర్స్

బీ సెంటు రోడ్డు విజయవాడ-2.

విశాలాంధ్ర

1976 ఫిబ్రవరి 5 గురువారం

అవినీతి, అధికార దుర్వినియోగం మూర్తీభవించిన డి. ఎం. కె.

ద్రవిడ మున్నేట్ర కజగం అధ్యక్షులు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, ఆయన మంత్రివర్గ సహచరుల్లో కొందరిపై వచ్చిన తీవ్రమైన అభియోగాలను దర్యాప్తు చేసేందుకు తాజాగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ సర్కారియాతో ఏకసభ్య కమిషన్ నియమించింది.

అవినీతికర చర్యలకు ఆశ్రిత పక్షపాతానికి, అధికార దుర్వినియోగానికి, పరిపాలనా సంబంధమైన అవకతవకలకు సంబంధించి నిర్దిష్టమైన అభియోగాలతో కూడిన మెమొరాండాలను సుమారు నాలుగేండ్ల క్రితమే కమ్యూనిస్టు పార్టీ, అన్నా డి. యం. కె నాయకులు రాష్ట్రపతికి సమర్పించారు పరిపాలనా సంబంధమైన కీలక ప్రమాణాలను త్రోసిరాజని పార్టీ ప్రయోజనాలకు, వ్యక్తుల స్వార్థానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని బరితెగించి దుర్వినియోగం చేసిన ప్రత్యేకత కరుణానిధిదే. అయినవారికి కంట్రాక్టులు మంజూరు చేయడంలోనూ, ప్రత్యర్థి రాజకీయ పక్షాల వారిపైనే గాక చివరికి పార్టీలో సైతం భిన్న దృక్పథం వ్యక్తం చేసిన వారిపై దౌర్జన్య కాండకు విచ్చల విడిగా పాల్పడటంలోనూ, పారిశ్రామిక వివాదాల్లో తలదూర్చి యజమానుల కొమ్ముగాయడంలోనూ, డి యం. కె. ప్రభుత్వ రికార్డు అందరినీ తలదన్నింది.

తన ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తున్న కమ్యూనిస్టు పార్టీ, అన్నా డి. యం. కె కార్యకర్తలపై కరుణానిధి జరిపించిన దమనకాండ అతి నికృష్టమైన స్థాయికి చేరుకొంది. సింప్సన్ కంపెనీ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధనకై ఆందోళన చేస్తున్న సందర్భంగా కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి, యితర ట్రేడ్ యూనియన్లపైనా దౌర్జన్య కాండ జరిపేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని, స్వంత సాయుధ గూండా దళాలను వినియోగించి చేసిన బీభత్సం యింతా అంతా కాదు. గ్రామసీమల్లో భూస్వామ్య శక్తుల కొమ్ముగాచి వ్యవసాయ కార్మికులపై డి.యం.కె. జరిపిన దురంతాలకు తంజావూర్ జిల్లాలో కీలవేన్మణి ఘోరమే ప్రత్యక్ష నిదర్శనం.

ఇక రాజకీయంగా డి.యం.కె అనుసరిస్తూ వచ్చిన విధానాలు జాతీయ ప్రయోజనాలకు విఘాతం కల్గించేవిగా వుంటూ వచ్చాయి. పేరుకు "ప్రత్యేక ద్రవిడనాడు" అన్న వేర్పాటు నినాదాన్ని వదలుకొన్నట్లు పైకి చెప్పుకొంటూనే "రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి" అన్న కొత్త ముసుగులో దేశ ఐక్యతకు, సమగ్రతకు హానికరమైన విచ్ఛిన్నకర రాజకీయాలను ప్రచారం చేస్తోంది.

ఒకవైపు సహజసిద్ధమైన వాగాడంబర ధోరణిలో శుష్క అతివాదాన్ని ప్రదర్శిస్తూనే మరోవైపు పచ్చి అభివృద్ధి నిరోధక, ప్రజా వ్యతిరేక శక్తులతో మిలాఖత్ అయి వ్యవహరిస్తూ వచ్చింది. ఈ కార్యకలాపాలకు తమిళనాడు చాలదన్నట్లు వివిధ సందర్భాల్లో పొరుగు రాష్ట్రాల్లో సాగిన వేర్పాటు, విచ్ఛిన్నకర ఆందోళనల్లో చురుకుగా పాల్గొంది. ఇందుకు మన రాష్ట్రంలో కొంతకాలంక్రితం జరిగిన ప్రత్యేకరాష్ట్రఆందోళనలే తార్కాణం

కరుణానిధి నాయకత్వాన డి. యం. కె కుళ్ళును ఎండగట్టి వందుకు అన్నా డి యం. కె నాయకుడు శ్రీ యం. జి. రామచంద్రన్ పై కక్ష తీర్చుకోడానికి మళయాళీ వ్యతిరేక ధోరణులను, తన ప్రభుత్వ వైఫల్యాలకు కేంద్రంపై నిందలువేసి ఎత్తుగడల్లో భాగంగా హిందీ వ్యతిరేక ధోరణులను ప్రోత్సహించడానికి కరుణానిధి వెనుకాడలేదు. చివరికి వైద్య కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశానికిసంబంధించిన విషయంలోకూడా డి.యం.కె ప్రభుత్వం అవలంభించిన వివక్షతా పూర్వకమైన, పాక్షిక వైఖరిని రాష్ట్రపతికి సమర్పించిన తాజా నివేదికలో గవర్నర్ నిర్దిష్టంగా పేర్కొన్నారు

రాజకీయంగా నానాటికీ ఏకాకి అవుతున్న కొద్దీ కరుణానిధి మరింత గంగవెర్రులెత్తినట్లు ప్రవర్తించడం మొదలుపెట్టాడు. సామ్రాజ్యవాద, ఫాసిస్టు కుట్రలను సమ్మిళితం చేసిందుకు జాతి యావత్తూ ఏకోన్ముఖంగా కృషిచేస్తోంటే తమిళనాడులో డి యం. కె వైఖరి భిన్నంగా వుండటం యాదృచ్ఛికం కాదు.

అత్యవసర పరిస్థితి విధింపు తర్వాత దేశంలోని విచ్ఛిన్నకర, ఫాసిస్టు కుట్ర దారుల కార్యకలాపాలకు కరుణానిధి ఛత్రచ్ఛాయల్లో ఆశ్రయం లభించడం కూడా గమనార్హం. అసలు ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం ప్రకటించడానికి ముందే తాము అమలుజరుపుతున్నట్లు గుప్త పత్రికల ప్రకటనల ద్వారా బాకాలూదించుకున్న కరుణానిధి బీరాలు, బకాయింపులు డి యం. కె హయాంలో తమిళనాడు సామాన్య ప్రజల జీవన పరిస్థితులు దుర్భరమవుతున్న కఠోర వాస్తవాన్ని మరుగుపరచలేవు

ఆలస్యంగానైనా డి యం. కె నాయకులపై వచ్చిన తీవ్ర అభియోగాలను దర్యాప్తు చేయడానికి ఉన్నతాధికార కమిషన్ నియమించబడటం హర్షణీయం. కరుణానిధి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, అవినీతికర, అక్రమ పాలనకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రజలు, ప్రగతిశీల శక్తులు కొనసాగించిన నిర్విరామ పోరాటానికి కేంద్రం తాజా నిర్ణయం ఘన విజయం అనడంలో సందేహంలేదు.

బ్యాంకులద్వారా రైతులకు ఎక్కువ రుణసౌకర్యాలు

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ దివి శంకరయ్య డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, ఫిబ్రవరి 3

వ్యవసాయదారులకు తాత్కాలిక బ్యాంకులు కల్పించి రుణ సౌకర్యాలు పరిధిని విస్తృతం చేయాలని నెడికుడ శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ దివి శంకరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై శ్రీ శంకరయ్య ప్రసంగిస్తూ తాత్కాలిక బ్యాంకులు రుణ సౌకర్యాలను బ్యాంకు 10 మైళ్ళ పరిధిలో వున్న రైతాంగానికి మాత్రమే అందజేయడం సమంజసం కాదని అన్నారు.

నాగార్జునసాగర్ నీటిని వ్యవసాయానికై ప్రకాశంజిల్లాలోని పొదిలి, కందుకూరు, దర్శి తాలూకాలకు కూడా సరఫరా చేయాలని శ్రీ శంకరయ్య కోరారు.

శ్రీనివాసులు రెడ్డి ప్రసంగిస్తూ సోమశిల ప్రాజెక్టు నీటిని నెల్లూరు ప్రాంతానికికూడా సరఫరా చేయాలన్నారు తిరుపతి దేవస్థానం వారు రు. 4.5 లక్షలు ఖర్చుచేసి బంగారు కిరీటం తయారు చేయడం కన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆ డబ్బును వినియోగించడం శ్రేయస్కరమని చెప్పారు.

నెల్లూరు ప్రాంతంలోని నీటి కొలతలకు సిమెంటు పూత చేయాలని శ్రీ వై. వెంకట్రావు సూచించారు.

బ్యాంకుల రుణాలు పారిశ్రామికవేత్తలకే అధికంగా అందుతున్నాయి.

వ్యవసాయరంగంలో పేదరైతులు వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారని శ్రీ ఎస్. వెంకటరత్నం తెలియజేశారు

శ్రీ అనంత వెంకటరెడ్డి ప్రసంగిస్తూ అనంతపురంలోని అమ్మవారిపేటకు శుద్ధ రోడ్డు సదుపాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోదావరి నదీజలాల వివాదం కూడా మైసూరుతో సరిష్కరించుకొని రాయలసీమ అభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రికోరారు.

రైతులు వంటకు గిట్టుబాటైన ధరను చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పేదవారికి ఇళ్ళస్థలాల పంపిణీ కొరకు తయారుచేసిన జాబితాలు పంపిణీకై "పెద్దల" ఎదుట చూడకుండా నేరుగా అందివ్వాలని శ్రీకోనప్రభాకరరావు చెప్పారు.

పొద్దుటూరు కొవ్వూరిజిల్లా రు. 8 లక్షల నుండి 20 లక్షల వరకు బడ్జెటును కేటాయించడం హర్షించతగిందన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ అద్దంకి ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ పేదలకుటుంబాలవరకూ, చేతివృత్తి పనివారలో పంపిణీ చేసిన డిపార్టుమెంట్ల మధ్యసహకారం సన్నగిల్లి పోతున్నదని తెలిపారు.

రైతులు వరుసగా రోజురోజుకు దిగజారిపోతున్నారు.

హరిజనుల ఇళ్ళ నిర్మాణానికై ప్రభుత్వం చే రు. 100 సహాయాన్ని అధికం చేయాలని పొద్దుకూరతతి మాచిందారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం నెలకొల్పుతున్న పరిశ్రమలన్నీ ఒకే ప్రదేశంలో కేంద్రీకృతమై పోతున్నందున వెనుకబడిన ప్రాంతాల ప్రజల ఉపాధి అవకాశాలు సన్నగిలుతున్నాయన్నారు.

సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటుపై అనవసరపు ఇన్‌స్పెక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డాక్టర్ శుక్లరావు సూచించారు.

వంశధార ప్రాజెక్టుకు ఈ సంవత్సరం రు. 5 కోట్లు కేటాయించి నిర్ణీత సమయంలో నిర్మాణం పూర్తిచేయాలని శ్రీ పి. శ్రీరామమూర్తి విజ్ఞప్తి చేశారు.

ఏలేరులో అనవసరపు దృక్పథం మరి కేంద్రంపై నిందారోపణలను ఖండించాలని శ్రీ జి. కొండయ్య కోరారు.

తిరుపతి కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని శ్రీ విజయ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గజ్వేల్ తాలూకాలో చిన్న నీటి తరహా పథకాలను త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీ వైద్యయ్య కోరారు.

అదిలాబాదీ జిల్లాలో పెద్దపాగడ, సారంగాపూర్ మధ్యతరహా నీటి పారుదల పథకాలను పూర్తి చేయాలనీ, జాడూరు, అదిలాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం బడ్జెట్ ప్రణాళికలో చేర్చాలని శ్రీమనూరీఅహ్మదీ తెలియజేశారు.

పోతంపాడు నీటిని నల్గొండ జిల్లాకు సరఫరా చేయాలని శ్రీ ఎడ్లగోపయ్య, ఇందంపల్లి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కుమారి కమలమ్మ విజ్ఞప్తి చేశారు

శ్రీ గోవర్ధనరెడ్డి శ్రీమతి మంగతాయారమ్మ, కమలాదేవి, కాసు తిలకం, శ్రీజోగి రాణి, తదితరులు కూడా ఈరోజు మాట్లాడిన వారిలో వున్నారు.

రామన్నగూడెంలో ప్రదర్శన - బహిరంగసభ

ఆర్థికకార్యక్రమం అమలుకై

రామన్నగూడెం, ఫిబ్రవరి 4

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ సత్వర అమలును కోరుతూ కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన గత నెల 21న జనగామ తాలూకా రామన్నగూడెంలో 500 మందితో ప్రదర్శన, బహిరంగసభ జరిగాయి

ధాతి శ్రీ సోమయ్య అధ్యక్షతన బహిరంగసభలో రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీయస్. మోహనరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. మల్లారెడ్డి, జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామములు, తాలూకా వ్యవసాయ కార్మిక, రైతు, యువజన సంఘాల నాయకులు శ్రేయోభిలాషులు పల్లపోతిరెడ్డి, కీడి వి. గౌడ్, ఎ. అప్పలనాయుడు, పి.హెచ్. రామచంద్రం ప్రసంగించారు.

బహిరంగసభకు దాదాపు 2 వేల మంది హాజరయ్యారు.

ఈ సందర్భంగా యువజన సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన యువజనోత్సవాలలో, అటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ టి. వెంకట్రాములు బహుమతులు ప్రదానం చేశారు.

అనంతరం జనగాం ప్రజానాట్య మండలి వారిచే 'కొత్త మలుపు', తిమ్మదుర్తి దళంచే 'ఎల్లాటి యుద్ధం' బుర్రకథ, ఆల్లూరి సీతారామరాజు ఎకపాత్రాభినయం నిర్వహించబడ్డాయి.

కొత్తకండ్ల బ్లాకు యంత్రీకరణ సమాఖ్య కార్యకర్తలసమావేశం

రామన్నగూడెం, ఫిబ్రవరి 4

వరంగల్ జిల్లా జనగామ తాలూకా కొత్తకండ్ల బ్లాకు యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం ఇటీవల రామన్నగూడెంలో శ్రీ పి. హెచ్. సత్యయ్య అధ్యక్షతన జరిగింది.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. హెచ్. రామచంద్రం జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకట్రాములు ప్రసంగించారు.

600 సభ్యత్వాన్ని, యువజన పత్రికకు 25 చందాలు చేర్పించుటకు కార్యక్రమం తీసుకొన్నారు.

కేరళ మంత్రిగా పంకజాక్షన్ ప్రమాణస్వీకారం

తిరువనంతపురం, ఫిబ్రవరి 4

ఆర్ యస్ పి శాసనసభ్యులు శ్రీ కె. వి కరుణాకరన్ నేడు కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు

రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన వుత్సవంలో రాష్ట్ర గవర్నరు శ్రీ యస్. ఎస్ తాహా అధ్యక్షతన ప్రమాణస్వీకారం చేయించారు.

ఇటీవల మరణించిన టి కె దివాకరన్ స్థానంలో శ్రీ వెంకటాచలం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్, మంత్రివర్గ సభ్యులు, శాసన సభ్యులు హాజరయ్యారు

తిరువనంతపురంలో న్యాయ శాఖ మంత్రిగా ఉన్నవారు కొనసాగిస్తున్న శ్రీ వెంకటాచలం కు ఇండియా యూనియన్ ఉద్యమంతో సన్నిహిత సంబంధాలు వున్నాయి.

ఆయన ఆర్ యస్ పి కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులు.

కె. కె. దివాకరన్ నిర్వహించిన పబ్లిక్ వర్క్సు శాఖకు శ్రీ వెంకటాచలం నిర్వహిస్తారు.

ప్రధానితో మనోహరన్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

అన్నా డి యం కె పార్టి సెంట్రల్ సభ్యుడు శ్రీ కె మనోహరన్ విస్తృత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొన్నారు.

గుత్త పెట్టుబడిదార్ల ఒత్తిడివల్లనే బోనస్ కోత

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుల విమర్శ: కార్మిక మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

గుత్తపెట్టుబడిదారుల ఒత్తిడి లేదా పరిహాసమేకాక బోనస్ చట్టాన్ని ప్రభుత్వం సవరించిందని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు పక్షసభ్యులు శ్రీ ఎన్. ఎస్. వెంకట్రాజు, ఎస్ కుమారమంగళం, సి. కె. రమణారెడ్డి తీవ్ర విమర్శను త్రోసిపుచ్చారు.

ఆర్థిక విధానాల వత్తిడులు, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులను ఎరిగిన వారెవరూ బోనస్ చట్టాన్ని క్రమబద్ధం చేయడమాత్రమే జరిగిందన్నారు.

బోనస్ సవరణ బిల్లుపై జరిగిన సాధారణ చర్చకు మంత్రి సమాధానం చెబుతూ పైవిధంగా తెలిపారు

క్రామికవర్గం, దాని నాయకత్వం ఎంపిక చేసుకునేందుకు రెండే రెండు మార్గాలు వున్నాయి. ఒకటి పారిశ్రామిక రంగంలో మమ్మేళిత రెండు అస్థిరత, ఒక సంవత్సరానికి బోనసు తీసుకొని అటు తరువాత సంవత్సరంలో పరిశ్రమలు మూసుకుపోతే ఉద్యోగం, వేతనాలు లేకుండాపోవుటానా అని శ్రీ రెడ్డి అన్నారు

ప్రతిపక్షాలు ముఖ్యంగా కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా విమర్శను అయన ప్రస్తావిస్తూ ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని ప్రభుత్వం భావిస్తున్నదని అయితే మెస్సులకోసం వస్త్రాలను సమకూర్చిందంటే అదనపు పెట్టుబడులు ఉద్యోగావకాశాలు విస్తరణ దెబ్బతింటుందని చెప్పారు. అలాంటి పరిస్థితులలో ప్రజలలోని ఒక వర్గం సంతోషపడవచ్చు. అయితే ఎక్కువ మంది బాధపడవలసి వస్తుందన్నారు.

మార్క్స్, లెనిన్‌లను విస్తృతంగా ఉటంకిస్తూ తాత్వికతలను దృష్టిలో ఉంచుకొని పరిణామాలను పరిశీలించాలని ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఒకవర్గం-ఆర్థిక లాభాలకు ప్రాధాన్యత యిచ్చి యితర వర్గాలను వదిలివేసినట్లయితే అదిపాలిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను సంఘటితం చేయటానికికాక దూరం చేయటానికే కోహదం చేస్తుందన్నారు.

ఇంద్రజిత్ గుప్తా

బోనస్ ఆర్థికన్యాయాన్ని తిరస్కరించాలని కోరుతూ తాను ప్రతిపాదించిన ఉద్దేశ్య తీర్మానంపై జరిగిన తర్వాతకు కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా సమాధానం చెబుతూ కార్మికులకు వ్యాయంగా రావలసిన బోనసు రాకుండా చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు

సర్వీసులోనూ మారిదిగాకాకుండా కాలక్రమేణా పారిశ్రామిక వర్గంలో అధిక సంఖ్యాకులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారని చెప్పారు. బొంబాయిలోఏమి చేస్తున్నారు.

బోనస్ బాబాలు, కేటాయించదగిన మిగులుకు సంబంధించి సమ్యలు లేవని నెత్తిన అంగాలకు అయన వివరణయిచ్చారు.

20 శాతం వరకిమితి ప్రస్తావిస్తూ లాభాలను యజమానులు, కార్మికులు సంయుక్తంగా పంచుకొనేటట్లయితే అదనపు పెట్టుబడులు ఉద్యోగావకాశాల విస్తరణ దెబ్బతింటుందని చెప్పారు. అలాంటి పరిస్థితులలో ప్రజలలోని ఒక వర్గం సంతోషపడవచ్చు. అయితే ఎక్కువ మంది బాధపడవలసి వస్తుందన్నారు.

మార్క్స్, లెనిన్‌లను విస్తృతంగా ఉటంకిస్తూ తాత్వికతలను దృష్టిలో ఉంచుకొని పరిణామాలను పరిశీలించాలని ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఒకవర్గం-ఆర్థిక లాభాలకు ప్రాధాన్యత యిచ్చి యితర వర్గాలను వదిలివేసినట్లయితే అదిపాలిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను సంఘటితం చేయటానికికాక దూరం చేయటానికే కోహదం చేస్తుందన్నారు.

ఇంద్రజిత్ గుప్తా

బోనస్ ఆర్థికన్యాయాన్ని తిరస్కరించాలని కోరుతూ తాను ప్రతిపాదించిన ఉద్దేశ్య తీర్మానంపై జరిగిన తర్వాతకు కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా సమాధానం చెబుతూ కార్మికులకు వ్యాయంగా రావలసిన బోనసు రాకుండా చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు

సర్వీసులోనూ మారిదిగాకాకుండా కాలక్రమేణా పారిశ్రామిక వర్గంలో అధిక సంఖ్యాకులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారని చెప్పారు. బొంబాయిలోఏమి చేస్తున్నారు.

బోనస్ బాబాలు, కేటాయించదగిన మిగులుకు సంబంధించి సమ్యలు లేవని నెత్తిన అంగాలకు అయన వివరణయిచ్చారు.

20 శాతం వరకిమితి ప్రస్తావిస్తూ లాభాలను యజమానులు, కార్మికులు సంయుక్తంగానే

మార్కెట్ దరలు

విజయవాడ ఫిబ్రవరి 4

విజయవాడ అసెంబ్లీ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 3-2-76నాటి లోకు దరలు (క్వింటాల్ నకు సంబంధించినవి, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుబ్బు
విజయవాడ	98 00	86-00

బియ్యం

విజయవాడ (పాతవి)	165 00	145-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	105-00	185-00
రాజమండ్రి	110 00	185 00
గుంటూరు	105 0	190 00

	పెసలు	శనగలు
విజయవాడ	125-00	200-00
రాజమండ్రి	145-00	—
గుంటూరు	120-00	185-00

వేరుశనగ

	పప్పు	మూసె
విజయవాడ	—	500-00
నంద్యాల	200-00	470 00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	150 00	139 00
తాడేపల్లిగూడెం	144 00	135-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	244-00	219-00
కడప	186-00	190-00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	600-00	575-00

ధనియాలు

విజయవాడ	335-00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	330-00	250-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	720-00	900-00
పాలకొల్లు	600-00	750-00

బొంబాయి

బంగారం స్టాండర్డ్

10 గ్రాములకు		543 00
వెండి (కిలో)		1105-00

ప్రత్తి

	పొరం	అక్కి
అలోని	—	—
పాపుడ్రు	—	—

రామచంద్రపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. పి నెం 442/76 సి 2 తేది 31—1—1976

రామచంద్రపురం మున్సిపాలిటీకి యీ క్రింది సామాగ్రి సప్లై చేయుటకు గాను సీలు పెండర్లు మున్సిపల్ కమిషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని ది 21-2-1976 వ తేదీ సాయంత్రము గం॥ 4 00 ల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం॥ 4-30 లకు అన్నటికి హాజరులో నున్న పెండరుదార్ల సమక్షమున తెరువబడును పెండరు షెడ్యూల్సు ఖరీదు ది 20-2-1976 వ తేదీలోగా ఆఫీసులో చెల్లించి పొందవచ్చును ఇతర వివరములు ఆఫీసునందు చేయవేళలందు పొందవచ్చును

వరుస నెంబరు	వివరములు	షెడ్యూలు ఖరీదు	ధరావత్తు మొత్తం
1.	రహదారిబంగాళా కు హార్స్ పవర్ మోటారు, వంపు పైపు లైనులు సప్లయికి	రూ 2/-	రూ 200/-
2.	సర్వే పరికరములు సప్లయికి	2/	120/-

(సం.) వి. జి. వి. ప్రసాద్,
బి ఏ యల్ యల్ బి.
కమిషనర్ మరియు స్పెషలాఫీసరు
రామచంద్రపురం ది 31-1-1976

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

APSRTC

టెండరు-కం-అక్షన్ సేల్

హైదరాబాదు విజయవాడలలో లేలాండ్ & టి ఎం బి. స్క్రాప్ వెహికల్స్

ఈ క్రింది వెహికల్స్‌ను వాటికి ఎదురుగా చూపబడిన స్థలములలో కొనుటకు సీలువేసిన టెండరు కోరబడుచున్నవి.

1 లేలాండ్ కావెంటి . 30 హైదరాబాదు

2 టి ఎం బి 60 . విద్యాధరపురము విజయవాడ.

ఇవ్వబడుచున్నవో అదే ఎద్దరిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ జనరల్ మేనేజరుగారి ఆర్డరుతో 20 2-1976 న హైదరాబాదు, 21-2-1976 న విజయవాడలలో వేలం చేయబడును

పైన తెలియజేసిన తేదీలలో వేలం గనుక పూర్తికావటయితే ఆ తరువాత రోజులలో పూర్తి చేయబడును

టెండరు ఫారములకొరకు నగదు అయినట్లయితే రు 5/ లు (అయిదు రూపాయలు) లేక పోస్టుద్వారా అయినట్లయితే రు 7/- (డు రూపాయలు మాత్రం) హైదరాబాదులో వీరాటికి సోర్స్ ఆఫీసర్ డిస్పోజల్స్, ఎ పి ఎస్ ఆర్ టి సి ముషీరాబాద్ హైదరాబాద-20 వారికి మరియు విజయవాడలో వీరాటికి స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్స్) విద్యాధరపురం విజయవాడవారికి చెల్లించి 10 2 1976 నుండి పొందవచ్చును టెండరు ఫారములు తిరిగి చేయుటకు ఆఖరు తేది హైదరాబాదులో 19 2 1976 విజయవాడలో 21 2 1976

సీలువేసిన టెండరు పైన తెలిపిన అయా స్టోర్స్ ఆఫీసర్లకు మొదటిరోజు వేలం ప్రారంభించే ఒకగంట ముందువరకు అందునట్లు పంపవచ్చును

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ బి/సి

మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశం

హైదరాబాదు, ఫిబ్రవరి 4

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 8 9 తేదీలలో విజయవాడ చంద్రం బిల్డింగ్స్ (విశాలాంధ్ర)లో జరుగుతుంది సమావేశం 8వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది

కావున సభ్యులందరూ దీనినే నోటీసుగా భావించి సకాలంలో హాజరు కావలసిందిగానూ వర్కింగ్ రిపోర్టు, వత్యయ్వరనుము, పుస్తకాల అమ్మకం డబ్బులు తీసుకొని రావలసిందిగానూ ప్రధాన కార్యదర్శి శ్రీమతి సరళాదేవి కోరుతున్నారు

తృతీయ ప్రపంచ ఆర్థికవేత్తల ప్రథమ మహాసభ

అల్జీర్స్ ఫిబ్రవరి 3

తృతీయ ప్రపంచదేశాల ఆర్థికవేత్తల ప్రథమ మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది

తక్కువగా అభివృద్ధిచెందిన దేశాలను దోపిడీ చేయడాన్ని కొనసాగించడానికి సామ్రాజ్యవాదం విశ్వవ్యాపిత వ్యూహాన్ని రూపొందించిందని అల్జీరియా కాబ్రా విజ్ఞాన మంత్రి మహమ్మద్ సద్దిక్ బెన్ యాహియా తన ప్రసంగంలో తెలిపారు

ప్రజల అభీష్టాలను తీర్చేందుకు తృతీయ ప్రపంచ దేశాలు నిర్ణయాత్మక సిద్ధాంతాన్ని, ఆచరణను రూపొందించాలి అయన అన్నారు

ఆరు రోజుల పాటు జరిగే ఈ మహాసభకు ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలకు చెందిన 300 మంది ఆర్థిక వేత్తలు హాజరవుతున్నారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో, అంతర్జాతీయంగా నూతన ఆర్థిక విధానం అయా దేశాలలోని పరిస్థితులను ఈ మహాసభ తర్చిస్తుంది.

'సెక్రటరీ' మొదటిపాట రికార్డింగ్ సందర్భంలో .. దర్శకుడు ప్రకాశరావు నిర్మాత రామానాయుడు, సంగీత దర్శకుడు మహదేవన్

'ఇల్లు-వాకిలి' చిత్రంలో చంద్రమోహన్, సత్యప్రియ

దొరలు - దొంగలు

రాజదర్బారు - సామంత రాజులతో, పురప్రజలతో ఎటు తిలకించినా అనందమయంగా వుంది మహారాజు దేవరాయలు సింహాసనా న్నధిష్ఠించి తన షష్టిపూర్తి మహోత్సవాన్ని వైభవంగాజరుపుకున్నారు అయిన చేతనే మరో సింహాసనాన్ని శోభాయమానంగా అలంకరించిన యువరాజు పద్మ తండ్రికి జరుగుతున్న సత్కార్యాలు తిలకిస్తూ తన్మయులవుతోంది

నర్తకి మాధురి దివిసీమ కుసికేతించిన అవ్వరసలా తన అందాన్ని విండు సభలో విరజిమ్ముతూ, తళతళ మెరిసే ఒక బాకును చేతధరించి - మందార మకరందమా అని మధురంగా పాడుతూ మయూర నాట్యాన్ని ప్రారంభించింది మాధురి అలా అడుతూ పాడుతూ అందరినీ మైమరపిస్తూ అదును చూసి బాకును మహారాజు మీదికి విసరటం దైవవశాత్తూ అది గురితప్పి అయన ముంచేతి కంకణానికి తగిలి క్రిందపడటంతో సభలో కలకలం బయలుదేరింది. పద్మ తన తండ్రికిజరిగిన అపదకు అల్లల్లాడిపోయింది

కొలువులో కొత్తగా చేరినవీరుడు వత్రాప్ మాధురిని తీక్షణంగా చూస్తూముందా ఘాతుకిని బంధించండి అని రౌద్రంగా అరిచాడు. రాజవైద్యుడు కత్తిని పరిశీలించి, కత్తి విషలిప్తం అని తేల్చాడు సర్వాధికారి విక్రమహారిపోతున్న మాయలాడి మాధురిని లాగివడ్డుకుని ఎందుకింత దారుణానికి ఒడిగట్టావ్ చెప్పు! చెప్పకపోతే నా చావు తప్పదు అని గర్జిస్తూ కొరడాను గంభీరంగా ఝుళిపించాడు కట్టు కథలు వల్లించిన మాధురి యిక ఎటూ తప్పించుకోలేక భీతిని అభినయిస్తూ నన్నీపాపానికి పురికొల్పింది. ఎవరోకాదు. ఈ వత్రాప్ అని విడుగు

'ఆరాధన' చిత్రంలో ఎన్.టి.రామారావు

లాంటి వార్త చెప్పటంతో—రెచ్చి పోయిన వత్రాపు గుండెలో అగ్నిపర్వతం ప్రజ్వరిల్లింది. వత్రాపు ఈ హంతకి మాటలు నమ్మకండి ఇదంతా తేనెపూసిన కత్తని తెలియకనే మోసపోయాను. ఇదెవరోకూడా నాకు తెలియదు తనంతట తానుగా నా దగ్గర కొచ్చి తన షష్టిపూర్తి మహోత్సవంలో నృత్యంచేసే అవకాశం కలిగించమని ప్రాధేయ పడింది. అన్నాడు మాధురివేపు కురుకుప చూస్తూ

అంతలో సిద్ధాంతి మాతద్వంతో వాక్కును సరిచేసింది - వత్రాపు ఎడిమీద వత్రాపు అనే అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని తేల్చాడు సిద్ధాంతి చేతిలోవున్న కత్తివత్రాపు లాక్కొని మాచి విధ్వంతి పోయాడు వత్రాపు నాకంతా అయోమయంగావుంది ఈ హంతకి నాకత్తినెలా తస్కరించిందో తెలియదు! కేవలం ఈఒక్క అవకాశంలోనూ లోపిగా నిర్ణయించండి దయచేసి రెండు రోజులు గడువిప్పించండి ... ఈకుట్రకు మూల కారకులను కనిపెట్టి మీ ముందు కట్టివడేస్తాను అని వత్రాపు ఎంత ప్రాధేయపడుతున్నా వినిపించుకోలేని మహారాజు పరిధీకులు నువ్వు దోషివని చెప్పడంలేదు. చేసిన తప్పు ఒప్పుకోకపోతే మరణదండన తప్పదు' అని తన ఏక నిర్ణయంగా వత్రాపునికి మరణదండన విధించాడు.

అనుక్షణం హృదయాన్ని కదిలిస్తూ సంభ్రమాశ్చర్యాల్లో ముంచేత్తే యీ సన్నివేశం సుందరం మూవీస్ సహకారం క్రింద నవరస భరితంగా రూపొందుతున్నదొరలు-దొంగలు' పేరిట వెలువడని తంలో నిది. సహజ కవి మల్లెమాల కథ, చిత్రానువాదం. రామకృష్ణ జాజిశ్రీ, రంగనాథ్, శ్రీధర్, తుంద మోహన్, రాజనాల, కె.వి. జగన్, మంజు భార్గవి, ఎన్. వరలక్ష్మి మున్నగు వారు నటిస్తున్నారు. దర్శకత్వం : కె.యస్.ఆర్. దాస్, కెమెరా : కె. ఎస్. ప్రసాదు, సంగీతం : ఎస్కెం, నిర్మాత : మోహనరెడ్డి.

తెలుగు తెరకు మరో నారాయణరావు

నారాయణరావు పేరు చాలా పాతదే ఐనా ఈ నాటికి ప్రేక్షకులకు ఆ పేరు గుర్తుండుండదంటే ..అనలు విగురించి ఇదాక యిక్కడ రాయవలసినవని లేదు

ఇప్పుడు మనం చెప్పుకుంటున్న నారాయణరావు చాలా చిన్నవాడు. వయసులో చిన్నవాడే అయినా పిలిమ్ ఇనిస్టిట్యూట్‌లో పస్టక్లాసులో పాస్ అయిన ..గడుసువాడు.

మొదటిచిత్రం విడుదల కాకుండానె - అతనిపేరు అందరికి తెలియకుండానె .. నాలుగు చిత్రాలలో నటిస్తూన్నమాతనసటుడు నారాయణరావు

ఎప్పుడూ కొత్తవారితో సూపర్‌హిట్ చిత్రాలు తీసే శ్రీ కె బాలచందర్ మూడవ తెలుగు చిత్రంలో ముఖ్య పాత్రను ధరిస్తున్న అదృష్టవంతుడు శ్రీ నారాయణరావు

ఉత్తర హిందూస్థాన్‌లో పిలిం ఇన్‌స్టిట్యూట్ కుర్రాళ్ళతో తీసిన చిత్రాలు ఎన్నో జాబ్లీలు జరుపుకోవడం మనకి తెలుసు .. అందులో నటించిన కొత్త హీరోలు, మరునాటికే 'బ్రహ్మాండమైన తారలు' కావడం చూస్తూనే వున్నాం.

మనదక్షిణ భారతంలో కూడా ఓ పిలిం ఇన్‌స్టిట్యూట్ వుంది అనుదాన్ 'ఓసీతకథ'లో నటించిన దేవదాసు ఇక్కడి తారే .. ఈ నారాయణరావు అక్కడివారే ..

తమిళనాడులో పండుగనం నృత్యించిన శ్రీ బాలచందర్ చిత్రం అయన దర్శకత్వంలో తెలుగులో వస్తున్న 'అంతులేని కథ'లో నారాయణరావు 'ఏకైక కవి'గా నటిస్తున్నారు. 'ఈ పాత్ర నాకు అభించడం నా అదృష్టం కాదు, నటనలో పట్టు కోసమే ప్యాసయినాడు .. ఇది నాకు పరీక్ష ...' అన్నారు శ్రీ నారాయణరావు

'మనస్సాక్షి' చిత్రంలో జానకి, భారతి

"బంగారు పతకం"

సమాజంలో అత్యున్నత స్థితిలో పరువు ప్రతిష్ఠలతో ఉన్నాడు యస్ పి చౌదరి- ఆ ఉన్నత కుటుంబంలోకి ఖాళీ కోడు పల్లయ్య కూతురు కోడలుగా వచ్చింది ఆ విషయం తెలిసి జీర్ణించుకోలేకపోయిన పల్లయ్య యస్ పి చౌదరి దగ్గరకు వెళ్ళి అయన పాదాలు మోసిన చోటుసహకూడా స్పృశించడానికి తగని తన కూతురు ఆ ఇంటి కోడలుగా స్వీకరించలేరని భావించాడు సహృదయుడైన యస్ పి చౌదరి ఎంతో ధీరోదాత్తంగా వ్యవహరించడాన్ని చూచి తట్టుకోలేక పాదాలమీదపడి వారి మేడ నీడలో చెప్పులు కుట్టుకుని బ్రతకడానికి కూడా అర్హులుగాని వారితో సంబంధం చేసుకోవడానికి తాము చేసుకున్న పుణ్యమేమిటో, యస్ పి చౌదరి దంపతులు చేసుకున్న పాపమేమిటోనని వాపోతాడు

భవన్తరమయిన ఈ సంఘటన గీతా అర్పణ సమర్పించు "బంగారుపతకం"లో విధి శిరాతీగేశన్‌కు కళా వాచస్పతి కె విశ్వనాథ్ కంచుకంఠం నిండుగా కంఠాభరణం. రాజశ్రీ రతనను అందించిన యీ చిత్రం విడుదలకు సిద్ధంగా వుంది

నిర్మాతలు : మెర్ల నారాయణమూర్తి అల్లు అరవింద్, బి యస్ సి.

'ఫోటిసిబాత్' చిత్రంలో అప్రాణి, విద్యాసిన్హా

ఛోటి-సి-బాత్

ఫిబ్రవరి విడుదల

శ్రీఅనీగండ్ ఇంటర్ విద్యార్థి హో అమోర్ పిక్చర్స్‌లో బసుభట్టాచార్య దర్శకత్వంలో బి ఆర్. ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ కింద నిర్మాత బి ఆర్ చోప్రా తన్నుమన్ కలలో నిర్మించిన చిత్రమిది.

ఈ చిత్రంలో ఇంకా అశోక్ కుమార్ అప్రాణి, నందితా కాకూర్, రాజేంద్రనాథ్ కోమాలా పర్క్, అసీం కుమార్, దీపక్ మున్నగువారు కూడా నటించారు. యోగేష్ పాటలు బసుభట్టాచార్య సహనిర్మాతగా, మాటలు స్క్రీన్ ప్లే, సలీల్ చౌధురి సంగీతం, మహేశన్ భాయినిర్వహించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో వెరైటీ పిక్చర్స్ వారు విడుదల చేస్తున్నారు

సేవక్

ఫిబ్రవరి 13 విడుదల

వినోద్‌ఖన్నా, సీతూసింగ్ నిందు రంజిత్ నాథ్, శ్యాం సుందర్, రజన్ ఘోష్ గోగా, రాకేష్‌పాండే, జాసీనాకర్ మున్నగువారు నటించిన సత్యార్థిజీ చిత్రం అయనారి గేశాకరర్. హిందీ చిత్రం సేవక్ ఒక అనాథ బాలుడు. ఒక పెద్ద కుటుంబంలో సేవకుడుగా పెరిగి పెద్దవాడై లక్ష్య సాధించి. ఆ కుటుంబం నన్ను అవమానించినప్పటికీ పలువిధాల సహాయం చేసి కృతజ్ఞత తెలుపుకొన్న కథ వివరిస్తుంది ఎన్ ఎం అల్సానీ డైరెక్టుచేసిన ఈ చిత్రానికి లక్ష్మీప్యారేలాల్ సంగీత దర్శకులు. శ్రీశైల పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదల.

మంచిరోజు

లోగడ పెళ్లిరోజు చిత్రం నిర్మించి, ప్రజల, పత్రికల ప్రశంసల నందుకున్న నిర్మాత యం ఎస్ శ్రీరామ్ దర్శకత్వంలో తయారైన పురోమంచి సాంఘిక చిత్రం 'మంచిరోజు'.

జమున, రామకృష్ణ శరత్ గీతాంజలి, దూరిపాళ, మాడా సద్మనాభం. బాలకృష్ణ మిక్కిలినేని, గిరిజ మున్నగువారు నటించిన ఈ చిత్రాన్ని మహర్షి ఫిలింస్‌వారు ఆంధ్రలో విడుదల చేస్తున్నారు.



'మంచిరోజు' చిత్రంలో జమున, రామకృష్ణ

విజయవాడలో కొత్త ఫిలిం పంపిణీ సంస్థ

విజయవాడ గాంధీనగర్‌లో జనవరి 26న మూవీ పిలింస్ అనే కొత్త పంపిణీసంస్థను ప్రారంభోత్సవం జరిగింది పెద్దఎత్తు మంది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, తదితరులు కుశలాభినందనలు తెలియజేశారు వీరు ముందుగా 'వస్తాడే మా బావ' చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

'పుణ్యంకొద్దీ పురుషుడు' చిత్రంలో జయంతి, కె విజయ

"మనవూరి కథ" చిత్రంలో కృష్ణ, జయప్రద

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	....	అప్సర సినిమాహాల్ (ఎ సి)
విజయవాడ	....	శ్రీ వెంకటేశ్వర (ఎ సి)
గుంటూరు	....	లిటిల్ కృష్ణా
గుంటూరు	....	శ్రీ హరిహరమహల్
విశాఖపట్నం	....	అలంకార్ థియేటర్
విశాఖపట్నం	....	రాజేశ్వరీ కళామందిర్
రాజమండ్రి	....	అప్సర థియేటర్
రాజమండ్రి	....	వెంకటనాగదేవి పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు	....	శ్రీరామ్ (ఎ. సి)
నెల్లూరు	....	విజయ మహల్
తెనాలి	....	అలంకార్ టాకీస్
తెనాలి	....	రామకృష్ణా టాకీస్
ఏలూరు	....	శ్రీ రమా మహల్
ఏలూరు	....	పాండురంగా పిక్చర్ ప్యాలెస్
భీమవరం	....	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
భీమవరం	....	గోవర్ధన పిక్చర్ ప్యాలెస్
తణుకు	....	వరేంద్ర చిత్రమందిర్
తణుకు	....	రాయల్ టాకీస్
మచిలీపట్నం	....	శ్రీ నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	....	బృందావన్ టాకీస్
అనకాపల్లి	....	రాజా పిక్చర్ ప్యాలెస్
అనకాపల్లి	....	శ్రీ ప్రమీలా మహల్
విజయనగరం	....	శ్రీ కృష్ణ సినిమా
విజయనగరం	....	శ్రీ లక్ష్మీసరస్వతీ టాకీస్
ఒంగోలు	....	శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు	....	శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	....	థియేటర్ పద్మప్రియ
తాడేపల్లిగూడెం	....	వెంకట్రామా టాకీస్
గుడివాడ	....	నీలా మహల్
శ్రీకాకుళం	....	సూర్య మహల్
పాలకొల్లు	....	అన్నపూర్ణ థియేటర్
చీరాల	....	వాజ్ థియేటర్
పార్వతీపురం	....	వెంకటేశ్వర కళామందిర్
హైదరాబాద్	....	వెంకటేశ (ఎ. సి)
హైదరాబాద్	....	మీరా (ఎయిర్ కూల్డ్)
హైదరాబాద్ (బాలానగర్)	....	శోభన థియేటర్
హైదరాబాద్	....	అప్సర
సికింద్రాబాద్	....	అంజలి
పరంగల్లు	....	నవీన్ థియేటర్
ఖమ్మం	....	రాఘవ మహల్
నిజామాబాద్	....	అశోక్ టాకీస్
మిర్యాలగూడెం	....	వెంకటేశ్వర (డీలక్స్)
తిరుపతి	....	వి. వి మహల్
చిత్తూరు	....	శ్రీనివాస డీలక్స్ థియేటర్
అనంతపురం	....	శాంతి థియేటర్
కర్నూలు	....	వెరైటీ టాకీస్
కర్నూలు	....	రవి పిక్చర్ ప్యాలెస్
కడప	....	రహత్ మహల్
బళ్ళారి	....	రాధికా (ఎయిర్ కూల్డ్)
ఆదోని	....	ప్రభాత్
ఆదోని	....	ద్వారకా
హోస్పేట	....	గురుసచ్చిదానంద టాకీస్
నంద్యాల	....	రామవాణి టాకీస్

— లక్ష్మి ఫిలింస్

హరిజనులపై సాంఘిక దౌర్జన్యాల నిరోధానికి పటిష్టమైన చర్యలు

శాసనమండలిలో శ్రీ కొండ్రు సుబ్బారావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఫిబ్రవరి 3

రాష్ట్రంలో హరిజనులు, వెనుకబడిన వర్గాల వారిపై అగ్రవర్ణస్థుల సాంఘిక దౌర్జన్యాలను అరికట్టేందుకు పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని కమ్యూనిస్టు పక్షాల శ్రీ కొండ్రు సుబ్బారావు నేడు శాసనమండలిలో విజ్ఞప్తి చేశారు.

గవర్నరు ప్రసంగంపై నాలుగవ రోజు చర్చలో పాల్గొంటూ శ్రీ సుబ్బారావు పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో హరిజనులు, ఇతర బలహీన వారిపై దూర్నాములు, పెత్తందార్లు దౌర్జన్యం జరుపుతున్న అనేక సంఘటనలను శ్రీ సుబ్బారావు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు

నేడు చర్చలో పాల్గొన్న వక్తలు కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు బలహీన వర్గాల వారికి, వెనుకబడిన వర్గాలవారికి, సంక్షేమ చర్యలు చేపట్టి వారి జీవన పరిస్థితి మెరుగుపరచవలసిన కోరారు

20 అంశాల కార్యక్రమం అమలుకు అధికారులపై ఆధారపడటంవల్ల పథకాలు అమలు జరగడంలేదని శ్రీ సుబ్బారావు తెలిపారు. ప్రజల్లో విశ్వాసం ప్రారంభమయిందని, ఇది విశాఖకు దారితీసే అవకాశం వుందని ఆయన పేర్కొన్నారు

మూసీనదులు చేతిలోవున్న ఇళ్లలాంటి ఎకరాల ప్రభుత్వ బంజరు భూములేని పేదలకు పంపిణీ చేయవలసి వుందన్నారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు పెంచాలని, కట్టుబానిసవిధానం రద్దుకు పటిష్టవంతంగా అమలు పరచాలని ఆయన కోరారు.

చర్చలో ఇంకా ఈ క్రింది సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకరణాలమాన్యప్రకాశరావు(కాంగ్రెస్) రైతు సమస్యల పరిష్కారానికి తగుచర్యలు చేపట్టాలి, గిట్టుబాటు ధరలు యిప్పించాలి.

శ్రీ మాజీ కాశీలింగం (టిడిపి): నెల్లూరు, కావలి, కనిగిరిలలో భూసంస్కరణలను సక్రమంగా అమలు పరచాలి భూస్వాములు తప్పుడు ప్రకటనలపై చర్యతీసుకోవాలి. దోగుల పట్టాలను రద్దుచేయాలి అర్హత కార్యక్రమంఅమలుకు చిత్తశుద్ధితో కట్టుబడి వున్నవారికివ్వగిందాలి. పురోహ్యాయులకు యు. జి. సి సిఫార్సులేనిన వేతనాలు అమలు చందాలి.

